## క్లుప్తంగా

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాలికలు

కల్లూరు: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కల్లూరులోని నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 15న ఖమ్మంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో మొత్తం 8మంది విద్యార్థులు ఎంపియ్యారు. వారిలో కల్లూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థినులు పి.అనూష బి.నాగేశ్వరి, ఎస్.ఉమలత బాలికల విభాగంలో ఎంపిక కాగా, బాలుర విభాగంలో కోటారామ్ ముత్యాలు ఎంపికయ్యాడు. వీరు 18, 19 తేదీల్లో హైదరాబాద్ ఇహీంపట్నంలో నిర్వహించే రాష్ట్రపోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ పత్తిపాటి నివేదిత పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పీడీ బోడా భీమా, పీఈటీ పసుపులేటి వీరరాఘవయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

### వైరాలో డెంగీ కేసు నమోదు

వైరా: వైరాలోని లీలా సుందరయ్యనగర్‌లో శనివారం ఓ డెంగీ కేసు నమోదు అయ్యింది. కాలనీకి చెందిన నాగులుమీరాకి గత మూడు రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధ పడుతుండటంతో వైద్యపరీక్షలు చేయించుకోగా డెంగీ జ్వరంగా తేలింది. దీంతో ప్రభుత్వాస్పత్రి సిబ్బంది వైద్యానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

### కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి



మాట్లాడుతున్న రమేష్

తల్లాడ: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 40శాతం మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదినేని రమేష్ అన్నారు. తల్లాడలోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సీపీఎం మండలస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వక పోవడంతో యూరియా, ఇతర ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో చిన్న, సన్నకారు రైతులు అధికంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర్ రావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, నన్నేసాహెబ్, మస్తాన్, చెన్నయ్య, నాగేశ్వరరావు, దర్గయ్య, భిక్షం పాల్గొన్నారు.

### వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై పడిన వృక్షం



రహదారిపై కూలిన భారీ వృక్షం

బోనకల్: మండలంలోని వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై జానికీపురం వద్ద శనివారం ఈదురుగాలులకు భారీ వృక్షం రోడ్డుపై పడింది. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచాయి. ఎస్సై పొదిలి వెంకన్న సంఘటన స్థలంలో జేసీబీ సాయంతో వృక్షాన్ని తొలిగించారు. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.

### అన్నదానం



మధిర వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న దాతలు

మధిర: మధిరలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొణతం రామచంద్రరావు జ్ఞాపకార్థం భార్య రాజేశ్వరి, కుమారుడు జస్వంత్, కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్‌పర్సన్ గుర్రం ప్రమీల, గంగవరపు వీరారెడ్డి, చేడె రామకోటేశ్వరరావు, ఆవుల శ్రీనివాసరావు, తాళ్లూరి కృష్ణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి





శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శ్రీ కృష్ణుడి ఊరేగింపు నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులకు కృష్ణుడు, గోపిక వేషధారణలు వేసి మురిసిపోయారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో గ్రామప్రజలు, యువకులు పోటీపడ్డారు. – సాక్షి నెట్‌వర్క్



వైరా : ద్వారకానగర్‌లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే రాందాసు నాయక్, నాయకులు



తల్లాడ: కృష్ణ మందిరంలో అభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు



ఎర్రుపాలెం: జమలాపురంలో గోకులంలో కృష్ణుని విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు



సత్తుపల్లిటౌన్: ఉట్టికొడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి



కొణిజర్ల: జ్యోతీబాపూలే బీసీ బాలుర గురుకులంలో ఉట్టి కొడుతున్న విద్యార్థులు



చింతకాని: మత్కేపల్లి గ్రామంలో సామూహిక కుంకుమ పూజ నిర్వహిస్తున్న మహిళలు



సత్తుపల్లి: బైపాస్‌రోడ్‌లో.. చిన్నారులు, పెద్దలు



తల్లాడ: రంగబంజరలో గోపికలతో చిన్ని కృష్ణుడు



కారేపల్లిలో..



సత్తుపల్లిరూరల్: బేతుపల్లిలో.. బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు



కొణిజర్ల: అమ్మపాలెం బీసీ బాలుర గురుకులంలో..

**శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణల్లో చిన్నారులు..**



సత్తుపల్లిరూరల్: సత్యభామ వేషధారణలో



వైరా: విక్రాంత్ రెడ్డి



మధిర: వేదర్శ్



కల్లూరు: శాంతినగర్‌కు చెందిన అక్షర, జెస్లీన



సత్తుపల్లిరూరల్: వి.నిహిర,



కె.మోన్విక్



ఏన్కూరులో..



బోనకల్: ముష్టికుంట్ల దేవాలయంలో..



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో లేఖనారెడ్డి



కల్లూరు: నిషీక

## సమస్యలు పరిష్కరించటమే నా బాధ్యత

సత్తుపల్లిటౌన్: నేరుగా ఊరూరు.. ఇంటింటికి వెళ్లటం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని తక్షణం పరిష్కరించటమే నా బాధ్యతని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యాన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించటమే లక్ష్యమన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివవేణు, సుజలరాణి, నర్సింహారావు, కమల్‌పాషా, ప్రసాద్, కుమారి, వెంకటేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, నాయకులు

### మాజీ ప్రధానికి నివాళి

సత్తుపల్లిరూరల్: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి వేడులను శనివారం సత్తుపల్లి బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, మంద శివ, పాలుకొల్లు శ్రీనివాసరావు, తుర్లపాటి సాయి, తుర్లపాటి శివ, గణేష్, సాయి పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరి పోటీ

ఎర్రుపాలెం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య అన్నారు. శనివారం మండలంలోని ములుగుమాడులో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఒకవేళ ఏపార్టీ అయినా తమతో కలిసి వస్తే పొత్తుకు ఆలోచన చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి కార్యకర్తలు, నాయకులు వాటి పరిష్కారానికై కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, నాయకులు జార్జి టెన్నిసన్, జోగయ్య, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, సగుర్తి, సంజీవరావు, నాగుల్‌మీరా, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, లాలా, వెంకట్రామయ్య, శ్రీనివాసరావు,, కృష్ణంరాజు, రాములు, వెంకటనారాయణ, గాలిబ్, వీరాంజనేయులు తదితరులున్నారు.

### యాదవ, కురుమలకు న్యాయం చేయాలి

పెనుబల్లి: యాదవ, కురుమలకు ప్రభుత్వం న్యాయం చేయాలని, గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా గొర్రెల డబ్బులను కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ముత్తగూడెంలో నిర్వహించిన జీఎంపీఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం యాదవ, కురుమలను కోటీశ్వరులను చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో యాదవ, కురుమల కంటే ఎక్కువగా పశు సంవర్ధక శాఖ అధికారులు, దళారులు లబ్ధి పొందారన్నారు. అవినీతిని అరికట్టాలని జీఎంపీఎస్ ఆధ్వర్యంలో అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదని, గతంలో ఏసీబీ విచారణలో 700కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా ప్రస్తుతం ఈడీ వెయ్యికోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించిందని తెలిపారు. ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి, అన్ని జిల్లా మండల స్థాయిలో పూర్తి స్థాయిలో వివరాలు రాబట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, ఇమ్మడి కోటయ్య, పాశం తిరుపతిరావు, రంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు కార్యదర్శులేరి..?

- 7 పంచాయతీలకు పోస్టులు ఖాళీ
- గాడి తప్పిన పాలన.. పడకేసిన పారిశుధ్యం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



బోనకల్‌లో పేరుకుపోయిన చెత్త

బోనకల్: మండలంలోని 22గ్రామ పంచాయతీలు ఉండగా ఏడు పంచాయతీలకు కార్యదర్శులు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కలకోట, రావినూతల, బ్రాహ్మణపల్లి, తూటికుంట్ల, లక్ష్మీపురం, చిరునోముల, ఆళ్లపాడు గ్రామాలకు కార్యదర్శులు లేరు. ఈ గ్రామాలు ఇన్‌చార్జ్‌లుగా మరో గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు బాధ్యతలు చేపట్టారు. దీంతో గ్రామాల్లో పాలన గాడి తప్పడంతో పారిశుద్ధ్యం పడకేసింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండటంతో వాటిని పర్యవేక్షించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు పూర్తిస్థాయి కార్యదర్శులు లేక భారంగా మారింది.



మండల పరిషత్ కార్యాలయం

**ఇబ్బందుల్లో గ్రామస్తులు..**

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తడంతో ప్రజలు అనారోగ్య భారీన పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన బోనకల్ ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ఎన్నెస్పీ కాలువ పక్కనే చెత్తా, చెదారం పేరుకుపోయి మురికి కూపంలా మారింది. డ్రెయిన్లల్లో పూడికతీత పనులు చేపట్టక పోవడంతో రోడ్లపై నీళ్లు నిలిచి ఉంటున్నాయి. మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామాల్లో ఉన్నా, వారు ఎక్కడ విధులు నిర్వర్తిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. చెత్తా చెదారం డంపింగ్ యార్డులకు తరలించే పంచాయతీ ట్రాక్టర్ల జాడ కనిపించడం లేదు.

**జాడలేని అధికారులు..**

మండల స్థాయిలో కార్యదర్శులపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారుల జాడే కనిపించడం లేదు. రోజువారీ గ్రామాల్లో కార్యదర్శులు చేపట్టాల్సిన పనులు నిలిచి పోతున్నాయి. ఇన్‌చార్జ్ పాలన కావడంతో కార్యదర్శులు ఎక్కడ ఉంటారో? తెలియని పరిస్థితి నెలకొంది. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పని చేసే గ్రామాల్లోనే నివాసం ఉండాలి. కాని కార్యదర్శులంతా ఖమ్మం నుంచి మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అధ్వానంగా ఉంది..**



బోనకల్ గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. డ్రెయిన్లల్లో పూడిక తీత పనులు సక్రమంగా జరగడం లేదు. దోమల నివారణ చేపట్టే విదంగా ఫాగింగ్ చేయడం లేదు. గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు చర్యలు తీసుకోవాలి.

– గుగులోత్ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ

**ఉన్నతాధికారులకు నివేదించాం..**



పోస్టుల భర్తీ సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం. పంచాయతీ కార్యదర్శులు లేని గ్రామాలకు ఇన్‌చార్జ్ బాధ్యతలను మరోక కార్యదర్శులకు అప్పగించాం. అన్ని పనులను చేయించడంలో ఇబ్బంది తలెత్తినా, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం.

– వ్యాకరణం వెంకట శాస్త్రి, ఎంపీఓ

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



విద్యుత్ శాఖాధికారులతో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరా నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. శనివారం వైరాలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అధికారులు, ట్రాన్స్‌కో ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారితో కలిసి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని నూతనంగా చేపట్టాల్సిన విద్యుత్ సబ్ స్టేషన్లు, గ్రామాల్లో కావాల్సిన విద్యుత్ లైన్ల ప్రతిపాదనలు గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల వ్యవసాయ బావులకు విద్యుత్ లైన్లు వేసేందుకు అటవీశాఖ అభ్యంతరాలు పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డీఈలు బండి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, రాములు, బద్రు పవార్, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. నీటమునిగిన పత్తిపంట



దెబ్బతిన్న పత్తిపంట

బోనకల్: ఓ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిరుపేద రైతుకు చెందిన 5ఎకరాల పత్తిపంట పూర్తిగా నీటమునిగి ఎండిపోయిన దుస్థితి నెలకొంది. మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు దొడ్డ ఉపేందర్ 5ఎకరాల్లో పత్తిపంటను సాగుచేశాడు. అయితే.. పాతర్లపాడు నుంచి గోవిందాపురం(ఎల్) మీదుగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్ రోడ్డు మధ్యలో బుర్రలు వేసి మోరీలు నిర్మించకపోవడంతో వర్షంనీరు ఎటుపోయే మార్గం లేక కిలోమీటర్‌మేర పంటలోనే నీరు నిలిచిపోయింది. రైతు దొడ్డ ఉపేందర్‌తో పాటు బందం నారాయణ, కొండ వెంకటనారాయణకు చెందిన పత్తిపొలం కూడా పూర్తిగా నీటమునిగింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే తమకు తీవ్ర నష్టం కలిగించిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పంటనష్టంపై సర్వే నిర్వహించాలి



బోనకల్: రావినూతలలో పత్తిపంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

బోనకల్: గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జరిగిన పంటనష్టంపై సర్వే నిర్వహించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం మండలంలోని రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయాధికారులచే పంట నష్టంపై సర్వే నిర్వహించి పరిహారం అందించాలన్నారు. ప్రభుత్వం యూరియా కొరత లేదని చెప్పడం సరికాదని, సహకార సంఘాల ఎదుట రైతులు క్యూ కడుతున్నారన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు, రైతుసంఘం మదిర డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య, దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరుపై బ్రిడ్జి నిర్మించాలి



పగిడేరు వరద ఉధృతిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి తదితరులు

కొణిజర్ల: వర్షాకాలం భారీ వానలు కురిసినప్పుడల్లా దాదాపు 15 గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న పగిడేరుపై ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వైరా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు బానోత్ చంద్రావతి డిమాండ్ చేశారు. శనివారం తీగలబంజర సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరును ఆమె స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. లాలాపురం తీగలబంజరల మధ్యలో లెవల్ బ్రిడ్జి ఉండటం వల్ల వరద పెరిగి రెండు జిల్లాలను కలిపే రోడ్డులో రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు దీనిపై దృష్టిపెట్టి తక్షణమే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.అరుణ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

చింతకాని: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి అల్తాఫ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగులవంచ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. జ్వర పీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. అలాగే నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని ప్రజలకు సూచించారు. ఇంటి ఆవరణలో నీటి నిలవ్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వలతో దోమలు వృద్ధి చెంది విషజ్వరాల వ్యాపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు వేణుమాధవ్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఏఎన్ఎంలు సుజాత, నర్సమ్మ, ఆశ కార్యకర్తలు కవిత, ఉమ, నాగేంద్ర, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.